ఆంధ్రభూమి వివిధవార్తాసంచిక

అదివారం, 12-7-1964

తెలిసిన మనసు

జ్ఞప్తుడదంతా తలచుకుంటే ఆశ్చర్యం. ఆ రోజుల్లోని ఉత్సాహం. భాధ్యతా రహితమైన ఆనందమయమైన జీవితం. ఆశయాలూ, ఆదర్శాలూ ఇప్పుడు జ్ఞాపకం వచ్చి నవ్వులాటగా వుంటుంది.

అవును. ఆ వాతావరణం అలాంటిది. ప్రతి విద్యావంతుడుకీ జీవితంలోని మధురతరాలు అలాంటివి. ఆరోజుల్ల పరిచయమయ్యే ప్రతివ్యక్తీ హృదయంలో ఒక్కో ముద్ర అచ్చుగుద్ది పోతూండడం సహజం అందుకే ముందు ఆలోచ్రన లేక తీసుకునే నిర్ణయాలుకూడా ఎంతో ఆశ్చర్యంగా వుంటాయి.

అవేళ ఆరోజు ఇంకాబాగా జ్ఞాపకం వుంది జీవితంలోని లోతులను మొదటిపారిగా తరచిచూసే అవకాశం

కథానిక

లభించింది అవి సంక్రాంతి కలవలను కుంటూ అంతకుముందు పిన్ని రమ్మని ఉత్తరం వ్రాసింది

బాబాయిగారిల్లు చాలా అందంగా వుంటుంది రేడియో ఫోషన్‌లో కట్టిన చక్కని బాబాయిల్లు చుట్టూ తోట. తోటలో పరిమళాలు వెల్లివెత్తే పూల మొక్కలు ఇంటికెదురుగా కాలవ .... ఆ వూరు శుద్ధ పల్లెటూరూ కాదు. పట్నమూ కాదు

కవిత్వానికి పరిపడే వాతావరణం వుండమనుకుంటాను సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో తోటలో వాలు కుర్చీలో కూర్చున్నాను చేతిలో కలం కాగితం వున్నాయి కలం ఎందుకో ముందుకు పొగడంలేదు. మనసు నిలకడగా లేదు ఎక్కడో విచ్చలవిడిగా .... ఎక్కడో వంటి. బయట శారద వైపు పరిగెడుతూ వుంటుంది.

శారద మా కాలేజీలో ఫస్ట్‌ఇయర్ బి యస్సీ క్లాసు ఫైనల్ బి ఎస్సీలో వున్నాను అప్పుడు. శారదకీ నాకూ మొదటిసారిగా పరిచయం డిబేట్స్‌లో కలిగింది. కాలేజీలో తెలుగు అవరల్ డిబేటు విషయం నాకు చాలా ఇష్టమైన పని. 'హాంకీక విద్యలో స్త్రీలస్థానం' అని'ఇలాంటి విషయం ఇస్తేబలేమంజాగా 'జాళ్ళని దుయ్యబట్టవచ్చు. ఆ నా దూ అంతేకథాను. నా ఉపన్యాసానికి మిత్ర బృందం ఇచ్చిన ప్రోత్సాహం ఇంతా అంతా కాదు. ఎడతెగని కరతాళధ్వనుల నామిత్రుల ప్రోత్సాహ పూర్వక భాగ్యాభ్యాతో నోలు మారుమోగింది. నా సీటులో కూర్చున్న తర్వాత మా జాళ్ళ "శభాషీ"లతో నా నీవు నాచి పోయింది. "నెక్స్ట్ స్పీకర్. మిస్ శారద బి. ఎస్సీ. ఫస్ట్ ఇయర్" అధ్యక్షుని పిలుపునిని ఎవరా అని స్టేజ్ వైపు చూచాను.

అప్పుడు తెలిసింది నాకు స్త్రీలకి కాలేజీలుండడం ఎంతఅవసరమో లేక పోతే శారదలాంటి సౌందర రాశిని చూసే అదృష్టం ఎలా కలుగుతుంది అని పించింది. ఆమె ఏం చెప్పిందో నాకు తెలియదు. ఆమె ముఖం ప్రకటించేహావ భావాలు. జడ విసురుగా ముందుకు దూకడం, ఆమెరూపం కదలికా ఇవి తప్ప మరేం జ్ఞాపకం లేవు అప్పుడప్పుడు "షేం. షేం" అని నాన్నేహితు అన్నట్టు గుర్తు తిక్కిన వక్తలుకూడా ఏం మాట్లాడారో నాకు గుర్తు లేదు ఆమె వైపే చూస్తున్నందువల్ల. కాని అధ్యక్షుడు ఫలితాలు ప్రకటించినపుడు కుటుకు ఉలిక్కిపడ్డాను.

"ఫస్ట్ ప్రయిజ్ నిర్ణయంచేయడం మాకు సాధ్యం కావడంలేదు. సమాన స్థాయిలో ధాటిగా ఉపన్యసించి తమ వక్తృత్వశక్తిని ప్రకటింపజేసిన మిస్ శారద: మిస్టర్ శైలేంద్ర-పిరిగువురిలో ఎవరికి ప్రైజ్ ఇవ్వాలో నిర్ణయించడానికి లాటరీ పద్ధతి తప్ప వేరేమార్గం దొరకనందుకు క్షమించాలి." అన్నాడు అధ్యక్షుడు

స్టూడెంట్స్ గొడవమధ్య లాటరీ ప్రిన్సిపాల్ చేత తీయించి ఫలితాలు తెలిపారు. "శైలేంద్ర ఫస్టుప్రయిజ్ శారద సెకండ్ ప్రైజ్" తిరిగి వాలంతా చప్పట్లతో నాదుమోగింది బహుమతులు తీసుకున్నాక ప్రిన్సిపాల్ గారు ప్రకటించారు "నా తరఫున కుమారి శారదకు ఒక స్పెషల్ ప్రైజ్ బహూకరిస్తున్నాను" అని.

"కంగ్రాచ్యులేషన్స్ మిస్ శారద"- చెప్పాను ఆమెకు ఆశ్చర్యపోతూ.

"థాంక్స్ .... అయినా ఇదంతా అన్యాయం లాటరి పద్ధతిట...." చిరు కోపం ప్రదర్శించింది శారద.

"అయ్యో-అలా అనకండి! ఫస్టు ప్రయిజే మీకు వచ్చినా. ప్రిన్సిపాల్ గారి స్పెషల్ ప్రైజ్ కూడా ఎలాగూ మీకే తప్పదు కదీస్ కాబట్టి ఎటొచ్చి మీకే తప్పలన్నీ" అన్నాను.

గలగలా నవ్వింది శారద.

అలా జరిగింది మా పరిచయం.

తర్వాత శారద కనబడ్డప్పుడల్లా పలకరించేది. వాళ్ళదావూరే వాళ్ళ నాన్నగారికో మందులకం పెనీ ఓ రెండు ఫ్యాక్టరీలూవున్నాయి. భాగ్యవంతులని వేరే చెప్పనక్కరలేదు. మా పరిచయం క్రమంగా వృద్ధి అయింది. ఎందుకో ఆమె కనిపించనిరోజు ఎలాగో వుండేది. వాళ్ళింటికి కూడా ఒకటి రెండుసార్లు వెళ్ళాను. వాళ్ళ నాన్నగారు సాదరంగా పలకరించారు. కబుర్లుగోలు తనంగా మాట్లాడారు.

"నీగురించి చెబుతూ వుంటుందోయ్ మా అమ్మాయి. ముఖతః పరిచయం లేకపోయినా నువ్వు మనుపే వాన్నేహితుడి వన్నమాట" అన్నా రాయన నవ్వుతూ.

కూల్‌డ్రింక్స్ తెప్పించారు.

"అప్పుడప్పుడు వస్తుండవోయ్ కాలక్షేపానికి" అన్నారు వచ్చేసే టప్పుడు. కార్లో దిగబెట్టమని కూడా డ్రైవర్‌కి చెప్పారు.

ఇంతటి సంస్కారం గల కాగలకులు బాలా అరుదుగా కనిపిస్తారు మన సమాజంలో. శారద నాన్నగారు ఒక అదివారం గండిపేట పిక్నిక్‌కి పిలిచారు స్టడీస్ వంక బెట్టిమా నేద్దామనుకున్నాను గాని ఆయన బలవంతం మీద తప్పిందికాదు.

విశాలమైన ఆ సరస్సు. చల్లగా వీచే గాలికి తలలూపుతూ వంత పాడుతున్న వృక్షాలు, వాటి సంగీతంలో శృతికలిపి గమకాలు పలుకుతున్న పిట్టలు..... ఈ ఆహ్లాదకరమైన వాతావరణం ఎవరికైనా హృదయంలో మధురభావనైనా రేపుతుంది జోలపాడి మనస్సుకి శాంతినైనా ఇస్తుంది.

రామమూర్తి గారికా వాతావరణం చాలా నచ్చింది. కాండ్ విచ్‌ని నోట పెట్టుకూ "అమ్మాయ్! ఒక భాగ్యరాజకీర్తన అందుకో అమ్మా" అన్నారు

ముందు తటపటాయించినా, తర్వాత సింహేంద్ర మధ్యమ రాగంలో "నీదు చరణములే గతియని...." అనే కీర్తన పాడింది శారద, పాటవింటున్నంత సేపు ఏదో ఊహాతీత మైనస్వర్గలోకంలో విహరించాను. తర్వాత "రామ నీ సమాన మెవరు..... ...."అని ఖరహరప్రియలో పాడినప్పుడు ఈమె గానానికి సమానమే మిటా అని ఆలోచించాను.

నా భావాన్ని ప్రకటించకుండా ఉండలేక పోయాను పాట అయిన తర్వాత రామ్మూర్తిగారుచెప్పారు:

"చిన్నప్పటినుండే నాకు సంగీతమంటే ఇష్టం. మా అమ్మగారు త్యాగరాజకృతులను అలాపిస్తుంటే నాకు ఏదో తెలియని ఆనందం కలిగేది నాకు సంగీతంలో ప్రావీణ్యం సంపాదించేఅదృష్టం లేకపోయింది. అందుకని మా అమ్మాయికి చిన్నప్పట్నుంచీ నేర్పించాను. "అని ఆయన అభిరుచినీ అయన ఆశయాలనూ అభినందించాను.

"అప్పుడే వస్తానోయ్' అంటూ కాస్సేపు అలా వెళ్లారు రామ్మూర్తి గారు. ఆ ప్రశాంతం తొలిసారిగా ఇద్దరికీ హృదయాలనిప్పి మాట్లాడుకునే అవకాశం కలగజేసింది. ఇద్దరినీ కలిపే ప్రేమానుబంధం ఉందని ఆనాడే తెలపింది.

"దైవం అనుకూలిస్తే తప్పకుండా నిన్నే వివాహం చేసుకుంటాను శారదా' అన్నాను నేను ఆమె చేతిని చాటేలోకి తీసుకుంటూ.

"మీమాటే నాకు ప్రమాణం" అంది శారద.

అలా ఆప్యాయక వంతోషంతో బాటు కొంత బాధ్యతనికూడా వంచి ఇచ్చింది.

".....బావా"

ఊహూ లోకాల్లో కొట్టుకుపోతున్న నన్ను వసంత పిలుపు వెనక్కి లాగింది. తల పక్కకి తిప్పిచూశాను.

"అబ్బ! ఇప్పటికి వినబడింది కాలోలు. ఎక్కడున్నావ్ బావా ఇంత సేపూ! ఈ టిఫిన్ నిమిత్తం ఎదురుచూస్తోంది కటా ఇంచక్కపోతే నిరాశతో చల్లారిపోగలదు" అంది. వసంత మాటలలో మాధుర్యం వుంటుందని అంటుంది మా వదిన. కాని ఎందుకో నేను ఆస్వాదించలేకపోయాను. ఆమె వంకే చూస్తూ టిఫిన్ అందుకున్నాను ఎందుకో వసంత చాలా సిగ్గు పడుతున్నట్టు ఆమె కళ్లే చెబుతున్నాయి, వాలిన రెప్పల మాటు నించి,

వసంత రంగధామ మా మరదళ్ళు కూతురు బాబాయిగారింటికి వాకంటే రెండురోజులుముందు వచ్చింది. నాకు అంత వర్ణించాలని లేకపోయినా, జన వాక్య-వసంత పేరుకు తగ్గట్టుగా ముద్దబంతిపూవులా వుంటుందని నిష్కా మీకంగా. శారదతో పోల్చకుండా చెప్పాలంటే అనుకుంటా.తప్పనిసరిగా చేసే ఒప్పుకుంటాను. వసంత మ్యాట్రిక్ ఫైనల్ పాసయింది. ఇంటర్ చదువుతూ మధ్యలో ఒకసారి జబ్బుచేసి మానేసింది.

వసంత తిక్కిన వాళ్ళతోఎలాప్రవర్తిస్తుందో కాని నేనుఎరిగున్నంతమటుకూ నాతో చనువుగా కలిసి మాటాడడం అంతకు మెందెప్పుడూ తటస్థించలేదు నా ఉద్దేశంలో ఆమె ముభావంగా ఉంటుంది. మనోభిప్రాయాలు వెల్లడించే ధైర్యమూ సాహసమూలేవు. అలాంటి వసంత ఇవాళ చొరవగా మాట్లాడడం నాకు ఆశ్చర్యమే అనిపించింది. ఏం మాటాడాలోనని ఆలోచిస్తు న్నావసంతే మళ్ళీ అంది: "ఏ బావా ఏమిటో అతి దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్."

"ఏం మాట్లాడుదామా అని....."

"ఆహా! దానికేనా అంత ఆలోచనా

యస్. వెంకటేశ్వరరావు

సాగరంలో మునిగిపోయావ్ "గరిక మీద కూచుంది వసంత.

వసంతణ ఎలా పొడిగించాలో అర్థంకాక ఊరుకున్నాను. సాధారణంగా మాటాడని వాళ్ళతో సంభాషణ కష్టంగానే వుంటుంది వసంత అక్కడికొచ్చి బైలాయించడంలో ఉద్దేశం నాకుబోధపడలా.

"బావా! హైదరాబాద్ విశేషాలేంటి?-"

"నం చెప్పనూ పాఠకధలు"

"వరేగాని వేనొక విరియని విషయం మాట్లాడదాని కొచ్చాను".

"ఏమిటి" అన్నట్టు ఆమె వంక చూసాను నేతో గడ్డిని లాగుతోంది వసంత. ఎలా మొదలెట్టాలో అని చూస్తోందేమో.

"చెప్పు వసంతా" అన్నాను సాన్నమై వసంత కుతూహలం-ఆతురత నాకంతంలో నింపుతూ.

వసంత సిగ్గుపడింది.

"అవే బావా! మాకుయ్యాళ్లు నీతో చెప్పివుంటారు."

"వసంగతి?"

"మన-పెళ్ళివిషయం బావ" చివరికి ఎలాగో చెప్పింది. నాచెత్తిన పాలాక్కుగా పిరుగుపడ్డట్టయింది. వేరంత పరకూ ఆ విషయమే ఆలోచించలేదు. నా నా, అమ్మా ఈ విషయం ఎత్తిన మాట నిజమే. అప్పుడు నేను శారదే సర్వస్వంగా భావిస్తూ చదువు వంక బెట్టి వాళ్ళ సంభాషణ కొనసాగనీయలేదు. ఇప్పుడిదే సమస్య అయి ఎదురుగుండా నిలబడి నిలదీసి అడుగుతోంది. ఏమని సమాధానం చెప్పాలి? శారదకన్నిన వాగ్దానం మాట ఏమిటి? సమజాతమైన ఈ బాంధవ్యాల సంగతేమిటి? ఇంత సందిగ్ధావస్థలో శ్రీమిస్టీ ప్రాక్టికల్స్ నే నెప్పుడూ పడలేదు. రిజల్ట్‌రాని లాగా వుంది ఈ ప్రాబ్లెమ్. ఇలా ఒక్కసారిగా అడిగితే ఏమని నిర్ణయించాలి? ఆమాటే అన్నాను వసంతతో.

"అంటే నీసందేహమేమిటో నాకర్థం కావట్లేదు బావా!"

"దీంట్లో అర్థం కాక పోవడానికి ఏ ముంది వసంతా! వివాహం అంటే కొత్త జీవనంగదా! తెలిగ్గా నిర్ణయాలు తీసుకోడం అనర్థాలకు దారితీ సువచ్చు. అయినా ఇప్పుడేం తొందర? నా చదువు పూర్తికానియ్యి "మాటలు సాధ్యమయి వంత మృదువుగా ఉండడానికి ప్రయత్నించాను, కాస్త మ్రాన్పడినట్లు కనిపించింది వసంత.

"బావా! నా మాటలకు అనర్థాలని అపార్థాలు కల్పించకు. వివాహం కొత్త జీవితమే అయినా దానికి పురుషుడికంటె స్త్రీమీద ప్రభావం ఎక్కువ. అది నాకు సమస్యగాని, నీకెలాగవుతుంది? ఇక తొందరెందుకనదానికి. నీకు హక్కూ, అధికారమూ రెండూ వున్నాయి. ఈ మాట నేనంటే లోకం ఏమంటుందో ఆలోచించు" నెమ్మదిగానే చెప్పి నా వసంత మాటలు ఓ సంఘ సంస్కర్తధాటీగా ఇచ్చిన ఉపన్యాస బాణాల్లా తగిలాయి నాకు. నా నూతన జీవితంలోని నగ్న సత్యాలను తెలిపిందనుకున్నాను.

"చెప్పు బావా! నిర్ణయం తీసుకోవాల్సిన సమయం కనక అడుగుతున్నాను ఇట్లా అడగడంలో తప్పేమిలేదు పోగా సంస్కారంగల వధూవరులు పరస్పరం అభిప్రాయాలు తెలుపుకోడం సభ్యతకు విరుద్ధమేమీ కాదు మన ఈ బాంధవ్యం సుస్థిరం చేయమనే నేను కోరేది."

నా మనసులో శారద అడుగుతోంది మన నిర్ణయమేమిటో అని. ఏది బలవత్తరమో నిర్ణయించలేకుండా వున్నాను.

"వసంతా! అవన్నీ ఇప్పుడెందుకు...."

"నేనేదో చెబుదామనుకుంటున్నాను. మధ్యలో ఆపి అంది వసంత:

"బావా! ఇంకొక్క విషయం ఆలోచించు. స్త్రీజీవితంలో ఒక్కర్నే ప్రేమిస్తుంది ఆరాధిస్తుంది. ఆమె కలలూ. ఆశలూ కోర్కెలూ అన్నీ ఒకరే

(మిగతా 4వ పేజీలో)

వ్యాకారాలు

బి. వి. సింగరాచార్య

గతించిన మహా నాయకుని
చితా భస్మంలా
జల్లు జల్లుగా రాలుతూంది
ఎల్లి భయాల చీకటి

వల్ల మాలిన కోరికల వంటల్ని
కొల్లలుగా నందిచుకుంటూన్న
డొల్ల నెల్లులాయిడ్ బొమ్మల వరాలు
జల్లుమంటూన్న ఉలిపు

మధిత మనస్సాగర తరంగాలపై
జీవన మరణోద్భగ డోలపై
అర్థావన శోక కేతనం
అయ తళోక భంగాయతనం

సంధ్యావై తరణీ శిరాన
అంధ్యమూ కాలిన యోధ్యాన్నాలు
సుగతి కాజ్ఞ పేరిశాలు
ఆగతి సర్జ పేశాల
ఆందోళిత బృందనాట్యాలు

చిమ్మచీకటి గుబురుల్లో
గమ్మత్తుగా తోకాడిస్తూ
చిలిపి చిమ్మటల పకస్వర
ఝిల్లీ —SILLY— శోక గీతాలు

కాల రాకాసి బలి
గగనమ తకరాళం చిచ్చి
హేలగా "గుటకాయస్వాహా" చేస్తూంది
లిప్తలో వేలకు వేల జీవుల్ని

నీలి పూవు నడి తొడ్డున
కాలిన తేనెటీగలా
కాలుగు వీధుల నడుమ
రెక్కలాడిస్తూన్న పిరిపోలీసు
కారకా దీపకళ మసక మునిమాపులో
కాగి దారికాస్తూన్న పశాసు!

నేటి దేశస్థితి: మేధావుల కర్తవ్యం

నేటి భారత యొక్క సంకట మయ సమస్యలకి సంబంధించిన పరిష్కారాలు సమాజంలోని యెక్కువమందికి ఉన్నట్లుగా గోచరించదు భారతీయ సమాజం దేశానికి సంభవించే ప్రతిఆపత్తునూ కాకాలికంగా వర్ధుబాటు అయ్యేవరకే ఉద్రేకంతో ఆలోచించి ప్రమాదం యొక్క తీవ్రత తగ్గిందనగానే గండం గడచినట్టుగా భావించి ప్రమాదంతో పాటు జాతీయ అవమానాన్ని గూడా మరచి పోవడం జరుగుతోంది ఈలా స్వరాజ్యం పొందిన 17 సంవత్సరాలలోనూ యెన్నో సమస్యల విషయంలో యీ భావం పుష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా సమాజంలోని యీ అకర్మణ్యతాభావాన్ని పోషించుట ద్వారా తమ రాజకీయవత్రకాలనునిరాటంకంగా సఫలం చేసుకోవాలని ఒక పథకం ప్రకారం పనిచేస్తున్న రాజకీయ కుట్రదారులకు తీసిపోనివిధంగా, యెప్పటికప్పుడు ప్రమాదాల తీవ్రతను సాధ్యమైనంత తగ్గించిచూపుతూ, వాస్తవాలు సమాజానికి (పార్లమెంటుకు గూడా) తెలియకుండగానూ, తమ నిజస్వరూపం బయటపడకుండానూ, యింకా ఎక్కువ కాలం రాజ్యం చేయాలనే పదవీ లమగాని తగువిధంగా తమ పద్ధతిల్లో ప్రకటించక, రచనల్లో కావివ్యక, ప్రజలకు తెలియకుండా చేయడం జరుగుతోంది.

కాంగ్రెసు విధానాలు జాతీయ, అంతర్జాతీయరంగాల్లోనూ సంపూర్తిగా విఫలమైనాయని అంతరాత్మర్తిస్తున్నదే యీ విధానం మారితే నేగాని దేశానికి మోక్షం లేదనే వారిసంఖ్య అత్యధికంగా ఉన్నది. ఇక కమ్యూనిస్టుల విషయంలో కూడ పదహారణాల దేశ ద్రోహులనటంలో సందేహించనివారెవరూ లేరు దేశంగతి యేమిగానూ? సమాజానికి వెలుగు చూపించగల చక్కని సిద్ధాంతాలు గలిగిన రాజకీయ పక్షం దేశంలో లేదా? ఉంటేయేది? యిప్పటివరకు అలాంటి పక్షమే ఉద్భవించకుంటే దేశభక్తులైన పెద్దలందరూ ధైర్యంగా ఒక పక్షాన్ని యెందుకు ఆరంభించరు? దేశం సమగ్ర స్వరూపంలోనూ, జాతీయ సమైక్యతలోనూ, సాంఘిక ఆర్థిక నైతిక రంగాలలోనూ నష్ట భ్రష్టమై పోతూవుంటే, యేమీ చేయలేనిస్థితిలో చేతులు పలుపుకుంటూ కూర్చోవడం దేశభక్తులైన వారికి ధర్మంగాదు. కాము వ్యయంగా దేశానికి ఏమీచేయకపోయినా కీడుజరుగుతుండగా తెలిసియుండిగూడా సమాజాన్ని జాగ్రత్త పరచలేనందువల్ల సంక్రమించే నేరంనుండి విముక్తులు కాలేరు. వ్యయంగా కీడుచేసేవారికన్నా ఆ కీడు చేయటానికి అవకాశ మిచ్చిన వారే ఎక్కువ బాధ్యులౌతారనేవిషయం విస్మరించరాదట్టిది. కాబట్టి నేటి విషత్కర పరిస్థితుల్లో ఏ పక్షము దేశసమస్యలన్నింటినీ సవర్థవంతంగా పరిష్కరించగలదో తెల్పిచూపటం మంచిది. అలాగాక యెటూమొగ్గక అందరినీ విమర్శించి శభ్ర అనిపించుకున్నంత మాత్రాన దేశభక్తులైన పెద్దల బాధ్యత పూర్తి కాదేదు.

ప్రతి పక్షాల విషయానికొస్తే "సోషలిజాన్ని" జపించే ప్రతి పక్షమూ అభ్యుదయమైందని, తద్విరుద్ధంగా ప్రశ్నామ్నాయ సిద్ధాంతాలను ప్రతిపాదించే పక్షాలను చెత్తకుండీలో కింద ప్రచారం చేయడం జరుగుతోంది. ఉదాహరణకు ఎస్. కులాపాణిగిరి. "ఆంధ్రభూమి"లో మే 18 వ తేదీ వ్యాసాన్ని తీసుకోవచ్చును వారు తమ వ్యాసంలో "నేడు ప్రతి పక్షాలు ప్రధానంగా స్వతంత్ర, జన సంఘాలు మాత్రమే" అని అంటూనే తీరా సిద్ధాంతపు సంబంధమైన చర్చలో "ఇంకా స్వతంత్రపక్షం తన సిద్ధాంతాలలో కుదురుకోలేదు. ధర్మ కర్తృత్వం వంటి ప్రధాన విషయాల్లో స్పష్టతలేదు ఆస్తుల విషయమై నిర్దిష్ట ప్రణాళిక లేదు. జన సంఘానికి ఈ మాత్రం సిద్ధాంత బలంగూండా శూన్య మే"

(మిగతా 4వ పేజీలో)

భూసంస్కరణలు

వ్యవసాయ భూముల సంస్కరణ. వ్యవసాయదారుల సంబంధ జాంధ్యాలూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ విధానంలో ప్రధానాంశాలు.

భూసంస్కరణలు సంబంధించినంత వరకూ ప్రపంచంలోని ఏ దేశం కూడా ఒక దశాబ్దలో భారతదేశం చేసిన కార్యాలను చేయలేదు

భూసంస్కరణల విషయంలో భారత దేశం చేసిన కార్యాలు విధానాలలోని ముఖ్యాంశాలు దళారి కౌళ్ళను తొలగించడం కౌలుదారీ చట్టాన్ని సంస్కరించి క్రమంగా దానికి వ్యక్తి చెప్పడం: వ్యక్తుల యాజమాన్యంక్రింద వుండే భూములకు పరిమితులు నిర్ణయించడం

వీటితోడు భూసంస్కరణలకు సంబంధించిన యితర అంశాలు. గ్రామ పరిధిని పెంచడాల విస్తరణ, సమాజ వికాసాభివృద్ధి వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు. గ్రామ పాలక వ్యవస్థ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ మొదలైన భారీ తత్వన నిర్వహించారు.

మన విజయం

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే భూసంస్కరణల విషయ అమలుజరిపిన తొలి చర్యలలో ఆమీందారీ, జాగీర్ దారీ మాలీ గుజారీ వ్యవస్థలను రద్దుచేయడం. ఇంకా అటువంటివి అనేక పేర్లతో మొత్తం దేశం పరకూ వున్నాయి దళారుల హక్కులను ప్రభుత్వమే తీసుకున్నది. దేశంలోని మొత్తం భూమిలో నూటి 40 వంతుల భూమి అంటే 172 మిలియను ఎకరాలకు ఈ సంస్కరణ విస్తరింపచేయబడింది. ఈ కాలపరిధిలోగా దళారుల భూమి అంతా (కొన్ని మినహాయింపులతో) ప్రభుత్వపరమైంది. ఆ విధంగా ప్రభుత్వం తీసుకున్న ఎస్టేట్లలో కౌలుదారీ భూములేగాక బంజర్లు, పోరంబోకులు గ్రామకంఠం, అడవులు, గనులు, ఖనిజాలు, కాలువలు చెరువులు, నీటి బోదెలతోసహా ప్రభుత్వం పరమైనాయి. ఇదంగా చూచినా బాధ చన్న విషయంకాదు ఈసారు శాంతియుతంగా జరిగింది. విప్లవాత్మకరమైన అట్టి సంస్కరణకు ప్రచారం తగినంతగాలేదు అయితే స్వార్థప్రయోజనాలు గలవారు దీనిని ప్రతిఘటించలేదనుకోకూడదు. దేశమూ, ప్రభుత్వమూ ప్రజాస్వామిక పద్ధతులకు కట్టుబడి వున్నందున, చట్టాలకు బద్ధమై వున్నందున, ఈ కార్యాలను తప్పుగా వ్యాయస్థానాలలో సవాలు చేయడం జరిగింది భూస్వామ్య వద్దతితో కూడిన కౌలుదారీ పద్ధతిని రద్దు చేయడానికి ప్రభుత్వం చేస్తున్న కృషి విఫలమయ్యే ప్రమాదాన్ని ప్రభుత్వం గుర్తించి. ఆ సంస్కరణ పక్రమంగా అమలుజరపడానికి రాష్ట్రాలకాన్ని సవరించి ది

నష్టపరిహారం చెల్లింపు

దళారుల హక్కులు రద్దుచేయడం వల్ల ప్రభుత్వం నష్టపరిహారం రీత్యా ఎంతోకొంతగా ధనాన్ని వ్యయపరచవలసి వచ్చిందని భావించారు అనకోవచ్చు నష్టపరిహారం క్రింద యిచ్చిన మొత్తం పునరావాసకల్పనకు యిచ్చినగ్రాంటుతో సహా, రు 14 కోటు మించలేదు అంటే సగటున ఎకరానికి 81 రూపాయలు పడింది

ఈ నష్టపరిహారపు రేటు కూడా భూమతాల పరిమితిపిబట నిర్ణయించ బడింది ఫలితంగా కొన్ని రాష్ట్రాలలో పెద్ద భూస్వాములకు వారి భూమిరీత్యా సాలుకు నికరాదాయంలో మూడో వంతు లభించింది అనేక మందికి 20 నుంచి 40 వేళ్ళ గడువులో సాలుకి పదు వంతు వాయిదాల చెల్లింపు పద్ధతిలో నష్టపరిహారం యివ్వడం జరిగింది

దళారీలను తొలగించడంవల్ల కౌలుదార్లకు పెద్ద లాభం లేదనీ యితకు ముందు ఆమీందారుకు ఎంతశిస్తు చెల్లించేవారో యిప్పుడు ప్రభుత్వానికి అంతశిస్తు చెల్లిస్తున్నారన్న ఆరోపణవుంది అయితే కౌలుదార్లు వారికి లభించే ప్రతి పత్తి భూమి ఒరిదు ఏమీ చెల్లించడం లేదన్న విషయం మర్చిపోతున్నారు భూమి ధర లేక నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లిస్తున్నది. ఉత్తరప్రదేశ్‌లో సాధారణంగా కౌలుదార్లకు పూర్తి యాజమాన్యపు హక్కులు గాబాలంటే: సాలు శిస్తుకు పదిరెట్లు మొత్తం అంటే భూమిఖరీదు క్రింద ప్రభుత్వానికి చెల్లించాలి: అదేవిధంగా చేసినవారికి భూమిశిస్తు సగానికి సగం తగ్గించబడింది ఈ పద్ధతి యిటు ప్రభుత్వానికీ, అటు కౌలుదారీ కూ, రెటు పేయిల్లకు లాభపాటిగావున్నది.

పూర్వపు జమీందారీ వ్యవస్థలో చట్టబద్ధమైన కౌలుదారు. శిస్తు మొత్తం, రైతువారీ కవుళ్ళ పద్ధతి క్రింద చెల్లించే శిస్తు మొత్తాలకు పెద్ద తేడాలు లేవు. జమీందారీ పద్ధతి రద్దు అనంతరం భూమి పన్ను చాలా తక్కువ. ప్రభుత్వం భూములను సేకరిస్తున్నప్పుడు దానికి తగ్గి నష్టకేటు అమీందారీ కట్టబడి ఇంద నిజరూపా ఆబీ వాటీల పేరుతో జమీందారు అదినంగా వసూలు చేసేవాడు. ఇప్పుడు అని పూర్తిగా రద్దు చేయబడ్డాయి

కవులు గారి చట్టాలలోని "ముఖ్యాంశాలు 1. శిస్తుతగ్గింపు. 2. కౌలుళ్ళ నిరోధం కౌలుదారుణ 3 కవుల దార్లకు యాజమాన్యం తప్పని సరిగా ఇచ్చి.

ఈ సంస్కరణకు పూర్వం కౌలుదారు దెల్లించే కట్టుబడి పంటలో సగం మొత్తం కొన్ని సందర్భాలలో అది యింకా ఎక్కువగా వుండేది. కౌలుదారీ చట్టాలు ఆ మొత్తాన్ని మూడింట ఒక వంతు లేక పాతికంటే ఒక వంతుకూ తగ్గించాయి. ఒకటి రెండు రాష్ట్రాలలో గరిష్ఠ పరిమితి పాటించబడడం లేదు. మరికొన్ని రాష్ట్రాలలో తగ్గింపు ఎక్కువగా వుంది.

మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో కౌల్దారు భూస్వామికి చెల్లించవలసిన కట్టుబడి మొత్తం పంటలో ఆరో వంతుకు మించరాదు ప్రపంచంలో ఎక్కడ కూడా యింతతక్కువ కట్టుబడి లేదు అయితే యీ నిబంధన సమర్థంగా అమలు జరగడం లేదని ఫిర్యాదు తప్పదు ఈ నిబంధన ఉల్లంఘించబడిన సందర్భాలు ఎన్నో వున్నాయి అయినప్పటికీ చాలామంది కౌల్దారులకు యీ నిబంధనవల్ల ప్రయోజనం చేకూరింది కట్టుబడి తక్కువగా వుండడంవల్ల లాభం పొందారు. ఈ సంస్కరణలు జరగకపూర్వం, భూస్వాములు కౌల్దార్లవద్దనుంచి పెద్ద కట్టుబడిని వసూలు చేశారు. ఇప్పుడు ఆ పద్ధతికి చాలా వరకూ స్వస్తి చెప్పబడింది.

ఈ కౌల్దారీ చట్టాలు కౌల్దార్ల హక్కులను రద్దు పరచాయి కౌల్దార్లు పద్ధతుంచి స్వంత వ్యవసాయానికి భూములను రాబట్టుకునే హక్కు భూస్వాములకు చాలా వరకూ హరించింది. ఈ చట్టాలు అమలులోకి వచ్చిన ప్రారంభ దశలో చట్టవిరుద్ధంగా బేదఖళ్లు చాలానే సాగాయి అయితే యిప్పుడు చట్టంలోవున్న లోపాలను అనేకం పసరించి, సమంగా అమలు జరుపుతూ వుండడంలో పరిస్థితి యిప్పుడు చాలా వరకూ మెరుగయింది. కౌల్దార్లకు చట్టంక్రింద తమకు సంక్రమించినహక్కులను గుర్తించారు. చట్టవిరుద్ధమైనబేదఖళ్లు పాతేవి అయిపోయాయి.

కౌల్దారీ కట్టుబడిని తగ్గించడం

(మిగతా 4వ పేజీలో)

అమూల్ పాల ఆహారములో కీడ్యాయి బహుమతి పొందిన ఫార్ములా వుంది

కేంద్ర ఆహార పరిశోధనా సంస్థ నిపుణులు-భారతదేశంలోని పసిపాపల ఆహార అవసరాలకు తగినట్లుగా—అమూల్ పాల ఆహారాన్ని సూత్రీకరించారు. తద్వారా, కీడ్యాయి బహుమతిని పొందారు. అమూల్‌లోగల పదార్థములు శరీరంలోని స్నాయువులను నిర్మిస్తాయి. మీ పాపకు ఎంతో శక్తి నిస్తాయి. బరువు సరిగా పెరగడంలో తోడ్పడుతాయి. బలమైన పళ్లు. దిట్టమైన ఎముకలు! ఆరోగ్యకరమైన నెత్తుడు, సూక్ష్మమైన కంటిదృష్టి. మొత్తని చర్మము! అమూల్ వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించి. శీతాదపము, రికెట్లు, పొందురోగములను నివారిస్తుంది. మీ పాపకు ఎంతో మంచిది.

రాత్రి పాలుమంది చేసిన అమూల్ పాల ఆహారంలో మీ పాపకు కావలసిన ? విటమినులు గలవు.

అంతర్జాతీయ వాణిజ్యాన్ని గురించి రెండు దృక్పథాలు

(ఐక్యరాజ్యసమితి జరిపిన అంతర్జాతీయ వాణిజ్య అభివృద్ధి మహాసభ కార్యకలాపాలను గురించి వర్తమాన సంఘటనలను గురించి సాధారణ ఒప్పందం చేసుకున్న దేశాలు జరిపిన కెనడీ రౌండ్ అనే సమావేశ కార్యకలాపాలను గురించి సమీక్షిస్తూ యీ వ్యాసకర్త అంతర్జాతీయ వాణిజ్య సమస్యలపై యీ రెండు సమావేశాలలోని రెండు వేరు వేరు దృక్పథాలు వెల్లడి అవుతున్నాయని తెలియజేస్తున్నాడు.)

ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన అంతర్జాతీయ వాణిజ్యము అభివృద్ధి మహాసభ జనీవాలో ఇప్పుడు రెండు వేలుగా జరుగుతోంది. దానిలో 123 దేశాలకు పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. ఒకప్పుడు ప్రపంచ వాణిజ్యానికి సంబంధించిన సమస్యలన్నీ పెద్ద పెట్టుబడిదారీ దేశాల చేతనే చర్చించబడి నిర్ణయించబడుతూ వుండేవి. కాని ఇప్పుడు పరిస్థితి మారింది. జనీవా సమావేశంలో పాల్గొన్న వారిలో అధిక సంఖ్యాకులు కొత్తగా అభివృద్ధి అవుతున్న దేశాలకు చెందినవారు. అంటే తరుణ ఆసియా, ఆఫ్రికా లాటిన్ అమెరికా దేశాలవారు, సోషలిస్టుదేశాల వారు.

ఈ సమావేశంలో పాల్గొన్నవారు చాలా కృషి చేశారు. ఆ సమావేశం జూన్ 16 వరకూ జరిగింది. అయినప్పటికీ అంతర్జాతీయ వాణిజ్య సమస్యలను గురించి పోషిస్తున్న రాజ్యాల దృక్పథం. పెట్టుబడిదారీ రాజ్యాల దృక్పథం వేరు వేరుగా వున్నాయనేది ఇప్పుడే స్పష్టంగా కనిపిస్తోంది.

సోవియట్ యూనియన్, ఇతర సోషలిస్టు రాజ్యాలు అంతర్జాతీయ వాణిజ్యమనేది అన్ని రాజ్యాలు సమానమనే ప్రాతిపదికమీద, పరస్పర లాభదాయకమైన విధంగాను జరగాలని, అమెరికా, ఇతర సామ్రాజ్య వాద రాజ్యాలు కృత్రిమంగా సృష్టిస్తున్న నిర్బంధాలు, అవరోధాలు తొలగిపోవాలనీ కోరుతున్నాయి. ఎందుచేత నంటే అలాంటి వాణిజ్య విధానం వర్తమాన దేశాలు తొందరగా అభివృద్ధి అవడానికి సహాయపడుతుంది.

అంతర్జాతీయ వాణిజ్యం మెరుగవాలంటే అంతర్జాతీయ వాణిజ్య సంస్థలు నెలకొల్పబడటం అవసరమని. వాటిలో అన్నిదేశాలూ, వాటి ఆర్థికాభివృద్ధి స్థాయిలతోను, వ్యవస్థల నిమిత్తం లేకుండా సభ్యులుగా వుండాలని సోషలిస్టు దేశాలు అభిప్రాయపడుతున్నాయి.

పశ్చిమ రాజ్యాల దృక్పథం

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు తదితర పెద్ద పెట్టుబడిదారీ దేశాల దృక్పథం వేరుగా వుంది. ఒకప్పుడు వలస దేశాలుగా వున్నవాటిని దోచుకోడానికి అంతర్జాతీయ వ్యాపారంలో తమ పెత్తనాన్ని బలపర్చుకోడానికి అవకాశం యిచ్చే పాత పద్ధతినే వారు స్థిరంగా వుంచాలని కోరుకున్నారు. అంతర్జాతీయ వాణిజ్యంపై సమావేశాన్ని జరుపడానికి ఆరంభంనుంచే వారు వ్యతిరేకిస్తున్నారు. ఇప్పుడు ఆ సమావేశంలో వారు పాల్గొనక తప్పని పరిస్థితి అయ్యేసరికి అంతర్జాతీయ వాణిజ్య సంస్థను నలకొల్పే ప్రయత్నాలను చెడగొట్టడానికి కృషి చేస్తున్నారు. 1947 లో జరిగిన "వర్తకము సుంకాల సాధారణ ఒడంబడిక" పరిధిలో నే వర్తక వ్యవహారాలు నిర్ణయించ బడాలని వాటి అభిప్రాయం.

యాకోవ్ బోరిసోవ్

ఆ ఒడంబడికలో పరిశ దేశాలు సభ్యులుగా వున్నాయి. ఇది ఐక్యరాజ్య సమితిలోనున్న దేశాల సంఖ్యలో సగానికి తక్కువ. ఆ ఒడంబడికలో చేరని దేశాలలో సోవియట్ యూనియన్ ఇతర సోషలిస్టు దేశాలు, తదితర వర్ధమాన దేశాలూ వున్నాయి నిజంచెప్పాలంటే ఒడంబడిక అనేది ఒక సంస్థ ఏమీ కాదు. అది సుంకాల విషయమై ప్రభుత్వాల మధ్య కుదుర్చుకోబడిన ఒక ఒడంబడిక మాత్రమే. ప్రపంచ వాణిజ్యాభివృద్ధికి సంబంధించిన సమస్యల పది పరిష్కరించజాలదు, కాని ఆ ఒడంబడికను పెద్ద పెట్టుబడిదారీ దేశాలు ఏర్పాటు చేశాయి. దాని సహాయోగించుకొని వారు ఇతరుల ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగించేలాగ తమ యిష్టం వచ్చినట్టు సుంకాలను విధిస్తున్నారు.

అందుచేత పెద్ద సామ్రాజ్యవాద రాజ్యాలు యీ అంతర్జాతీయ వాణిజ్య సహాసభను కంచ వర్ధనానికి "కెనడీ రౌండ్" అనే పేరుతో తమ 1947 ఒడంబడికలో చేరిన దేశాల సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఆశ్చర్య పడవలసిన విషయమేమీకాదు. అది మే 4 వ తేదీన ప్రారంభమైంది. దాదాపు 40 దేశాలు అందులో పాల్గొన్నాయి. ఆ సమావేశపు లక్ష్యం చిన్నదే. దానిలో జరిగే చర్చలన్నీ అమెరికాకు, ఇతర 6 యూరప్ దేశాలకు మధ్యజరిగే వ్యాపారాన్ని గురించి మాత్రమే. యూరపియన్ కామన్ మార్కెట్టు దేశాలూ అమెరికా కూడ ఇప్పుడున్న సుంకాలను పరస్పరం మాటికి 50 వంతులు తగ్గించుకోవాలని ప్రతిపాదించాడు. ఇటీవల జరిగిన కెన్నడీ రౌండ్ టేబుల్ సమావేశంలో అమెరికా ప్రతినిధి యీ ప్రతిపాదనను పునరుద్ఘాటించాడు. అయినప్పటికీ పశ్చిమ యూరప్ దేశాలే ప్రతిపాదనను నిరాకరిస్తున్నాయి. అమెరికాలోని దిగుమతి సుంకాలు యూరప్ దేశాలలోని దిగుమతి సుంకాలకంటే ఎక్కువ అని. అందుచేత యీ తగ్గింపు కామన్

(మిగతా 8వ పేజీలో)

(8వ పేజీ తరువాయి)

అని నిర్మాణదశలోవున్నప్పుడే పునాది పటిష్టం చేయడమో, మొదలంటూ కూల్చివేయడమో ఉత్తమం, నాకు తెలుసు కాలేజీ లైఫ్! ఆశయాలకూ, కోర్కెలకూ ఆటపట్టు. 'అని నగట కథలు కాకూడదనే నాకోర్కె. అందుకే నా పార్టనర్. నిన్నే మైనా పిలవాలనిపించినుంచే పిలుచుకుంచు."

ఏమీ తెలియని దానిలావుండే వసంత తలలో ముభావంగా మాట్లాడడం చేత కాదనుకున్న వసంతలో ఇలాంటి భావ సంఘర్షణ వుండడం.ఈకోర్కెలు కాదు ఆశయాలూ. నన్ను నేనే నమ్మలేకపోయాను. ఆ అడగడంలో ఎంతసభ్యత చూపించింది! సంస్కారం గల ప్రతిస్త్రీ చెయ్యదగిన పని చేసింది వసంత తన జీవితపథాన్ని తానే నిర్ణయించుకుంది. ఆమె హుందాతనం, మాటల్లోని చెప్పు చాలా ఆకర్షణీయంగా ఉన్నాయి. ఆ రూపం ఇప్పటికీ నాకు కళ్ళకి కట్టినట్టుంది. రోజారంగు పాముకుబుసం లాంటి క్రేప్ చీర, పాటిన్ జాకెట్ బాలుగా వేసుకున్న ఒత్తయినజడ జడలో రోజాలు, చంద్రబింబం లాంటి ఆ మొహంలో కళ్ళలోంచి నిజంగా వెన్నెల కురుస్తున్నట్టుంటుంది. వసంత నిండు కుండలాంటిది. అందం, చదువు, సంగీతం, అనురాగం, అన్ని పద్దుణాలూ మూర్తీభవించిన రూపం వసంత.

ఆ రాత్రంతా ఇవే ఆలోచనలు. శారదకి వసంతకి గల తేడాలనుతర్కించుకున్నాను. వసంతలాగా శారద అడిగి వుంటే ఎంత బాగుండేది! నేనప్పుడు వసంత విషయం కూడా ఆలోచించి తొందర పడకుండా నిర్ణయించుకునేవాణ్ణి. అయినా శారదతో వివాహం అంత శ్రేయస్కరంగా కనిపించలేదు. ముఖ్యంగా అమ్మ నాన్న ఒప్పుకోరు. బంధువులందరికీ అసంతృప్తి, నిరాదరణ. నాన్నకి ప్రేమ వివాహంమీద అంతనమ్మకం లేదు. ఇది వరకొకసారి నాతో అన్నారు నాన్నగారు:

"ఒరేయ్ అబ్బాయ్! ఏతరం వాళ్ళ కిష్టమైనవని ఆ తరం వాళ్ళే చెయ్యాలిరా. మాకిష్టంలేని పని మా కాలంలో తల పెట్టకూడదు. మా ఆడ్డంకి పూర్తిగా తొలగిపోయాకనే మీరెమన్నా చేయాలి మీతర్వాత వాళ్ళచేత చెయించాలి. అదే పద్ధతిరా" అని నాన్నగారొక గొప్ప సత్యం చెప్పారు. ఏ కుమారుడికైనా తలిదండ్రుల ఉదాత్తమైన ఆశలను చెరవేర్చడం ముఖ్యమైన ఆదర్శం.

....వసంతనే నా జీవిత భాగస్వామిగా ఎన్నుకోవడానికి చాలా సేపు పట్టింది. శారదకు నచ్చజెప్పి అవిషయం పరిష్కరించవచ్చని ఆలోచిస్తూ బయటపుగా నిద్రలోకి జారిపోయాను.

* * *

పొందలాళే మెళకువ వచ్చింది. మైబ్రహ్మ నా అయిదూ అయిదున్నరయి వుంటుంది. ప్రభాతం చాలా ఆహ్లాదంగా వుంది. చల్లగా వీచే పూల వాసనలతోపాటు మత్తెక్కించే మధురస్వరమేదో శహన రాగంలో అలాపిస్తోంది. నెమ్మదిగా లేచి వెళ్లాను. పూజాగృహంలో దేముడి విగ్రహానికి అలంకారాలుచేస్తూ కీర్తన పాడుతోంది. వసంత తలంటుకుని వదిలేసిన పొడుగాటి జుట్టు, పచ్చని పట్టు చీరతో వసంత, వసంతశాలువు ఉషాకాన్తలాగా వుంది. ఆమె గొంతులో సారణి పలుకుతోంది. ఇంత మనోహరంగా వుంటుందనుకోలేదు.

'వసంతా' నెమ్మదిగా పిల్చాను.

వెనుదిరిగిచూసి 'ఓ నువ్వా' అంటూ ఓమూలకు ఒదిగి నిల్చుంది వసంత.

"వసంతా! నీ కోరిక నెరవేరుతుంది" అన్నాను.

"నిజంగానా బాబా" అంది వసంత కాస్సేపాగి ఆమె కళ్ళలో ఉషోదయ రేఖలు వెలిగాయి.

"అదిగో ఆ రామచంద్రుడు పాడి"

వసంత ముప్పిరిగొన్న సంతోషంలో దేముడి కొక్క సారి నమస్కారంచేసి వెంటనే వక్కనించి వెళ్ళిపోయింది తల వంచుకుని. హే భగవన్' అంటూ అక్కడ్నించి కదిలాను.

ఆవేళే బయలుదేరాను కాలేజీకి.

పరీక్షలు సమీపిస్తున్నాయి. ఇంకా రెండు నెలల వ్యవధి మాత్రమేవుంది చదువుధ్యాసంలోమిగతావిషయాలన్నీ మర్చిపోయాను. ఈ మధ్యలో నాన్నగారి దగ్గరనుండి రెండు ఉత్తరాలు వచ్చాయి. నా చదువుగురించి ఆరోగ్యం గురించి విశేషాలడుగుతూ శారద కూడా కనిపించలేదు.ఒకటి రెండుపార్టు అదీ ఒకటి రెండు తుణాలుతప్ప.

విద్యార్థులకు గండమనిపించే మార్చి వచ్చి పోయింది. పరీక్షలన్నీ శ్రద్ధగా రాశాను. ఫస్టుక్లాసు వస్తుందనే నమ్మకముంది. థియరీ పరీక్షలై పోయాయి. ప్రాక్టికల్స్ కి వారంరోజులు సైంపుంది. రూంలో కూర్చుని రివైజ్ చేసుకుంటుండగా టెలిగ్రాం వచ్చింది.

వసంత సీరియస్ స్టార్ ఇమ్మీడియట్లీ.

షాక్ కొట్టినట్లయింది. వెంటనే మంచున్న పళంగా బయలుదేరాను.

న్యుమోనియా జ్వరం నీరసంగాపడుకునుంది. వసంతచూసిన వాళ్ళకెవరికైనా గుండెతరుక్కుపోతుంది. బాబాబాబా అంటూ కలవరించేది. పాపమయ్య ఖంగారుపడి టెలిగ్రాం ఇచ్చాడు. అమ్మా నాన్నా కూడా వచ్చారు. వసంత నన్నుచూసి నీరసంగా నవ్వింది,

'పరీక్షలు బాగా రాశావా బాబా'

బాగానే వ్రాశానని ఇంకా ప్రాక్టికల్స్. పేపర్లు మిగిలిపోయాయని చెప్పాను.

"అయ్యో పూర్తిగాకుండానే వచ్చావన్నమాట.నాకోసం.....అంత ఖంగారేం"

రెండుకు" అంది.

ఏవిటిలా మాట్లాడుతుందనిపించింది.

"ఏమీ ఆలోచించకు వసంతా. కళ్లు మూసుకు నిద్రపట్టేచుకో....తగ్గిపోతుందిలే"

"నాప్పేపు ఇక్కడే కూర్చో బాబా పోయిగా వుంటుంది,

ఏమిటో ఈ వింత మన సత్వం? నే తెచ్చిన కమలాఫలాలు ఒలిచి ఇచ్చాను ఆప్యాయంగా తీసుకుని తింది నే కూర్చున్న కొద్ది సేపటిలోనే నిద్ర పోయింది పిచ్చి వసంత.

జ్వరం తగ్గుముఖం పట్టి మూడు రోజులలో తిరిగి కోలుకోసాగింది వసంత.

నాకు ప్రాక్టికల్స్ ఇంక రెండు రోజుల్లో వున్నాయి. బయలుదేరాను సిటీకి. వెళ్లేముందు నాన్నగారి పిలుపు వినిపించింది "కైలా ఇలా రా" అని.

వెళ్లాను.

"ఏరా ఇంకో వారంలో పరీక్షలన్నీ అయిపోయేట్లేగా" తలూపాను.

"ఇదిగో ఇవి తీసుకో" అంటూ రెండువందల రూపాయల నోట్లు చేతిలో పెట్టి 'నీకు వచ్చిన సూటు కుట్టించుకో' అన్నాడు.

"ఇప్పుడెందుకు బాబ్బా"

"ఇప్పుడెందుకేవిటిరా ఇంకొమూడు వారాల్లో నీకూ వసంతకూ పెళ్ళి నేనో వదిరోజుల్లో హైదరాబాద్ వస్తాలే. ఇక నువ్వు వెళ్లు పరీక్షలు బాగారాయి పెళ్ళిభ్యాసలో పడకండా'

అయనసహస్యానికి ఆనందించలేకుండా పోయాను. మూరుమాట్లాడకుండా కళ్లు తీసుకుని బయలు దేరాను.

ప్రాక్టికల్స్ కూడా అయిపోయాయి.

ఆ మర్నాడే నాన్నగారూ దిగారు చేతిలో శుభలేఖల కట్టపుచ్చుకుని.

కైలా- ఇదిగో నీకోవంద శుభలేఖలిస్తున్నాను. మీ ఫ్రెండ్ ఆ దరికి ఇయ్యి మళ్లా వాళ్లు ఊళ్ళకి వెళ్ళిపోతారు"

కట్ట చాలా బరువుగా అనిపించింది. తీసుకుంటుంటే ఎందుకో నాచెయ్యి వణికింది. నాన్నగారి ఆజ్ఞ అమలు జరిపాను. ఊరంతా తిరిగి తిరిగి వరుగెత్తి ది నాచేతిలో కెచ్చిన వాటిల్లో చివర్నొకటి మిగిలింది అప్పటి దాకా శారద ఇంటికి వెళ్ళ లేదు నేను. వెళ్ళి నాపెళ్ళికి రమ్మని ఎలా ఆహ్వానించాలో నాకే అర్థంకాలేదు.ఎందుకో గానీ ఖరీదైన అందమైన కవరు ఒకటి కొన్నాను శుభలేఖ పెట్టడానికి కవరు పైన నేను వ్రాయగలిగినంత అందంగా వ్రాశాను. మిస్ శారదా రామ్మూర్తి అని.

హాల్లో రామ్మూర్తిగారు కనిపించారు. శుభలేఖ అన్నాను.నవ్వుతూ శుభంతట్టి "వెరిగుడ్. అప్పుడే ఒకఇంటివాడ వవుతున్నావన్నమాట. శుభాభివందనలు" అన్నారు.

రెండు నిమిషాలు పెద్దవాళ్ళ తరహాలో పెళ్ళి గురించి మాట్లాడాడు. ఆయన ఏం మాట్లాడారో నేను సరిగా వినిపించుకోలేదు. శారదతో ఈ విషయం ఏలా చెప్పాలా అనే ఆలోచిస్తున్నాను

'సరే....వెళ్ళబ్బాయ్—శారద పైన వుంది' చివరికి అనుమతిచ్చారు రామ్మూర్తిగారు.

శుభలేఖ తీసుకుని మెట్లెక్కాను. తంబురా శ్రుతితోలీనం చేసుకుంటూ శారద కంఠం వినిపిస్తోంది- "ఒక మాట ఒక బాణము కాదాత్మ్యంచెంది పొడుతోంది శారద.

అందంగా అనుపయించే హరికాంభోజిలో ఇంత శాంతిస్వరం ఉందా అనిపించింది నా కు. ప్రతి భారతీయుడికీ ఆదర్శమూర్తి శ్రీరాముడు. ఒకమాట ఒకబాణం. ఏకపత్నీ వ్రతం .... అయన పొమ్ముల. నాటి కీర్తన వింటూ ఈ లేఖ ఎలా అందివ్వడం శారదకు నేచేసిన వాగ్దానం నన్నుచూసి పరిహసిస్తోంది.

ఎలా అహ్వానించను?

స్వరమాధుర్యం నన్నుటు లాగుతున్నా గదిగుమ్మం దాటి లోపల కడుగు పెట్టలేకపోయాను. ఏదో అశక్తత నన్ను లోపలుచుకుంది. కళ్ళు మూసుకుని తంబుర మీటుతూ పాడుతున్న ఆ రూపాన్ని ఒక క్షణం పాటు చూసి వెనుదిరిగాను.

"రండి కైలేంద్రా! అక్కడే నిలబడ్డారేం"

తంబుర పక్కన పెట్టింది శారద. తప్పదు.

వెళ్ళి సోఫాలో కూర్చున్నాను.

"ఇప్పుడె.... డ్రింక్స్తెస్తా చాలా అలిసినట్టున్నారు"

"అలిసినట్టున్నానా! ఏమో!

"వద్దు శారదా అలసటేమీలేదు"

నా దీర్ఘవిశ్వాసం నాకంటే బాగా జవాబిచ్చిందనుకుంటా.

శారద నా పైపు వింతగాచూసింది.

నేను తల దించుకున్నాను.

చేతిలో శుభలేఖ వణికిపోతోంది.

"అదేమిటి" అంటూ కవరు చటుక్కున తీసుకుంది. శారద,

నే కెదురుగా కూర్చోలేకపోయాను. కిటికీ దగ్గర శూన్యంలో కిచూస్తూ నిలబడ్డాను. ఫలితంలోనం ఎదురుచూస్తున్నాను.

నన్నుగా. ఏడుపు వినిపించింది.

ఊహించని మార్పు.

వెనుదిరిగి చూశాను. శారదఇంతగా బేలలా దుఃఖిస్తుందని అనుకోలేదు. దగ్గరగా వెళ్ళాను. "శారదా నన్ను మన్నించవూ. దైవం తమకు ప్రతి కూలించ

(శీవ పేజీ తరువాయి)

శారద తలెత్తి చురుగ్గా చూసింది.

"నా మాట నమ్ము శారదా! పరిస్థితుల ప్రాబల్యంవల్ల ఈ వివాహానికి లోబడవలసి వచ్చింది అంతానిముషాల మీద జరిగిపోయింది" ఆమెకు జరిగినది వివరించాను. కళ్ళనీళ్లు తుడుచుకుంది శారద

"నైలేంద్రా! కష్టసుఖాలు లేనిది జీవితమే కాదంటారు అన్ని మనం అనుకున్నట్టుగా జరగవు. ఏం చేస్తాం విధికి లోబడడం తప్ప మనవల్ల ఇతరులకు అసందం కలిగితే అంతకుమించిన సంతృప్తి ఏం వుంటుంది? కానియ్ ఈవివాహం శుభంగా పర్వ మంగళయుతంగా జరగాలని ఆశిస్తున్నాను. మనప్రేమ మన హృదయాలలో నేశాశ్వతంగాఉండిపోనియ్"

* * *

బరువెక్కిన హృదయంతో వీడ్కోలు తీసుకున్నాను.

పెళ్ళి అట్టహాసంగా జరిగింది, వచ్చిన బంధువులందరలో మా సంతోషం కాండ పించింది—మేనరికం కావడం వల్ల మనుటా స్నేహితులలో రాలేకపోయిన వాళ్లు శుభాకాంక్షలు పంపారు.

నందికి తగ్గిన తర్వాత నాకొచ్చిన పార్సెల్సు అన్నీ విప్పిచూస్తున్నాను. సామాన్యంగా ఇచ్చే పెళ్ళి కానుకలే అంటే బొట్టు పెట్టెల్లాంటివే చాలా మట్టుకు అన్నిటికంటే అడుగున వున్న పార్సెల్ తీశాను. అది శారద పంపిన కానుక.

రాధా-కృష్ణుల జంట మనోహరంగా చిత్రించబడిన చిన్న శిల్పం అది. "అమరప్రేమ" అని పైటైటిల్ వుంది ఆ శిల్పానికి ఆ శిల్పాన్ని చూస్తుంటే గతించిన మధురానుభూతులు జ్ఞప్తికి వస్తున్నాయి.

ఎలా మరిచిపోగలను ?

ఎంతసేపు కూర్చున్నానో నా కే తెలియదు.

"అబ్బా! ఎంత బాగుందండీ శిల్పం" ఎప్పుడు వచ్చిందో వసంత వెనకాల నుంచి వచ్చి శిల్పం నాచేతుల్లోంచి తీసుకుంది. జారిపడి ముక్కలయితే నా వేదన ఏమన్నా కాస్తంతేదేమో చెప్పలేను,

"అద్భుతంగా వుంది కదండి. ఎవరు పంపారు ?.....మిస్" శారద ఎవరండీ ఈవిడ ?.

"మా కాలేజీమేటులే ఫస్టియర్ కంప్లీటు చేసింది". (అంతకుమించి జవాబివ్వడానికి జాస్తిగా లేకపోయింది.

"సరే-హైద్రాబాద్కి వెళ్ళినప్పుడు పరిచయం చేయండి ప్రత్యేక కృతజ్ఞతలు తెల్పుకోవాలి."

"అది సరేగాని వసంతా-మూడు రోజుల్లో 'అండి' అనడం నేర్చుకున్నావే. ఎక్కడికో కొత్త అలవాటు "అన్నాను నవ్వుతూ, సంతోషపెట్టడం నా కర్తవ్యం కాబట్టి.

"అది మీరే చెప్పాలి." సిగ్గుతో తల వంచుకుంది వసంత.

"కాదు. 'బాబా' అని పిలిస్తేనే బావుంటుంది."

"సరైంది."

"అదిగో మళ్ళీ"

* * *

"పోబాబా" వసంత పారిపోయింది.

నాకు ఎమ్మెస్సీలో సీటు వచ్చింది, చదువును కొనసాగించడానికే నిశ్చయించుకున్నాను. ఒకసారి వసంతని తీసుకొచ్చినప్పుడు శారదఇంటికి తీసుకెళ్ళాను. రామ్మూర్తిగారు ఇద్దర్నీ దీవించారు శారద మామూలుగా వలకరించింది. లోపల ఏం అగ్నిపర్వతాలు బ్రద్దలవుతున్నాయో ఏమిటో ఏమీ బయటపడనివ్వకుండా నవ్వుతూ ఆమెకూ భగవంతుడికి తెలియాలి.

కొద్ది నిముషాలలోనే వసంతా శారదలు కొన్నేళ్ళ స్నేహం మున్నట్టు మాట్లాడుకున్నారు. డిన్నర్ ఇచ్చింది శారద. వచ్చేటప్పుడు "వెళ్లొస్తాం బాబాయిగారూ! వెళ్లొస్తాం శారదా, అంటూ చెప్పింది వసంత, దారిలో శారదగురించి ఏమేమిటో పొగిడింది.

* * *

వసంత పిటికొచ్చినప్పుడల్లా శారద ఇంట్లో నేవుండేది. తప్పించుకుందామన్న కొద్దీ శారదకు దగ్గరవుతున్నాను.

అయినా జీవితం ఎప్పుడూ సాఫీగా నడవదు, దారిలో ఎన్నిటినో తట్టుకోవాల్సివస్తుంది.

తిరిగి సంక్రాంతిపండగ వచ్చింది. శారదఆహ్వానంపై వసంతనిటి కేవచ్చింది, పండగ సందర్భంలో

తియ్యటికబుర్లలో, కమ్మటి వలపాలతో మూడురోజులు ఆనందంగా గడిచాయి. ఒకరోజున వసంత అడిగింది. "శారదా! నీ పెళ్ళెప్పుడూ" అని ఆ సమయంలో చేనక్కడేవుండడం తటస్థించింది. శారదలో ఏ నిరాశా నిస్పృహలు చెలరేగాయో ఊహించగలను.

"స్త్రీజీవితంలో ఒక్కసారే ఒక్కర్నే ప్రేమిస్తుంది అని వసంతచెప్పిన మాటలు గింగురుమన్నాయి. నామనస్సు చివుక్కుమంది. శారద నవ్వుతూ ఏదోచెప్పింది. నేను అక్కడ ఉండలేకపోయానింక.

రాత్రి ఎనిమిదిగంటల ప్రాంతంలో వసుకుంటూ కరెంటు పోయింది. చీకటిలో మెట్లుదిగుతున్న వసంత కాలు జారి 'అమ్మోఅంటూ పడింది. తింకా పడుగెత్తుకెళ్ళాం. వళ్లు హూనమయినట్టుగా వుంది మెట్లుదిగుతుంటే కళ్లుతిరిగా' యని చెప్పింది.

పడుకోబెట్టి విశ్రాంతి తీసుకోమని చెప్పాం. డాక్టర్ని పిలవబోతే వద్దని వెళ్ళనివ్వలేదు. మళ్ళాడు వసంతకి జ్వరం బాగా ఉధృతంగా వచ్చింది.

న్యూమోనియా తిరగబెట్టిందని చెప్పాడు డాక్టర్.

టెలిగ్రాంలిచ్చారు. మామయ్యా వాళ్లు ఖంగారుపడుతూ వచ్చారు. కాలేజీకి సెలవుచీటివంపి ఇంటికి (శారద ఇంటికి) వచ్చాను. అంతా వసంత మంచంచుట్టూ గుమిగూడివున్నారు. నాగుండె ఆతురతగా కొట్టుకోసాగింది

వసంత ఆయాసంగా ఊపిరిపీల్చుతోంది నన్నుచూసి నీరసంగా'వచ్చావా బాబా' అంది. ఇవేమాటలు పవిత్రస్వరంతం వినాను మళ్ళీ అదేరకం పేలవంగా నవ్వింది. నాకు ఎందుకోభయంవేసింది ఆమె చేతులు పట్టుకున్నాను,

"భయంలేదువసంతా తగ్గిపోతుంది డాక్టర్ చెప్పారు.

"అంతకంటే ఏంచెస్తాడు డాక్టర్ నా సంగతినాకు బాగా తెలుసు"— ఏమిటిది? జ్వర. పేలాపనన కుంటాను.

"నిద్రపట్టేంచుకో వసంతా" అనువయించాను

"వద్దుబాబా .... నాకింక ఒకటేనిద్ర కావలసినంత విశ్రాంతి"

"వసంతా' నాకుపిచ్చెక్కినట్టయింది.

"నన్ను చెప్పనీయండి బాబా. బాగా దొర్కకుండా కోరిక. నువ్వు బాగా వ్యాత ఏకాకిగా వుండకూడదు"

"ప్లీజ్ ....వసంతా...." ఏమో చెప్పబోయాను. వసంత ఆగలేదు.

"శారద అన్ని సద్గుణాలూకల్గిన యోగ్యురాలు- నీకుతగిన ఇల్లాలవుతుందిబాబా" అవాలనే నా అంతిమ కోర్కె ఏదీ శారదా" పిలిచింది వసంత.

మా ఇద్దరిచేతులు తనచేతిలోకి తీసుకుని "మీరెలవుడూ ఒకటైవుండాలి కాదనకు. నా ఆత్మశాంతి" అంది.

వాళ్లో కోటి ఫిరంగులు మోగుతున్నాయి, భరించలేక తలవంచాను, వసంతకళ్లు సంతృప్తితో వెలిగాయి ఎదురుగా శ్రీరామచంద్రుడి పటానికి నమస్కరించింది.

మరో అయిదు నిమిషాల్లో వసంత, వాళ్లో సంప్కారానికి వసంతాలుచల్లిన వసంత. ఆనందంలో కలిసిపోయింది.

* * *

"అరె.... ఇక్కడకూర్చుని ఏమాలో చిస్తున్నారండి.... మీకు క్లాస్ వచ్చింది. ఉత్సాహంతో శారద చేతిలో పేపరుతో వచ్చింది.

"నిజంగానా' అంటూ పేపరందుకున్నాను. ఎదురుగా వసంతఫోటో నవ్వుతోంది. "అప్పుడే....వసంతవుంటే ఎంత ఆనందించేదో"

"అవును. వసంతక్కయ్య....అబ్బాయ్.... అప్పుడే ఏడాదిగడిచింది" అందిశారద.

ఉద్వేగంతో బాబోటమాట వణ్చేందుకు చాలాసేపువట్టింది. "శారదా! నీవు దేవతవు. నన్ను ఇంతగాతమిస్తావని నేకన్నుకూడా అనుకోలేదు. ఇంకా ట్టుంటే జీవితా అలోచిస్తున్నా. ఆహా అంటే నాకథఅనుకో.... అదె మన్నె-నాకథ"

"ఊఁహూఁ- అంది శారద సిగ్గుగా ఆమె అరుణాధరం వైపు చూస్తూ 'ఓహో' అంది రాధాకృష్ణులశిల్పం.

మేధావుల కర్తవ్యం

(8వ పేజీ తరువాయి)

అంటారు. దేశంలోని ప్రతిపల్లెలో పెల్లా ప్రధాన జాతీయ ప్రతిపత్తమైన జనసంఘాన్ని గురించి ప్రకటించడం చాలా విడ్డూరం జనసంఘ ఆర్థిక ప్రణాళిక మా వారు చదవకుండా నైనా ఉండాలి, లేదా చదివినా అర్థంకాకుండా నైనా ఉండాలి. కాకున్నచో యిలా వ్రాసి ఉండేవారుకాదు.ఈ జనసంఘమే భవిష్యత్తులో ఉత్తర భారతంలో బలపడుతుందని వారే వ్రాస్తారు. అయితే యిలాంటి సిద్ధాంత శూన్యమైన జనసంఘాన్ని బలపరచుటకు ఉత్తరభారత ప్రజలు పట్టి తెలివిలేని వారా? ఈ కాంగ్రెస్‌కు యెలాంటి సిద్ధాంత పటిమగలదో కాంగ్రెస్ జనకుడైన హ్యూం ఆంగ్లేయ దొరవారి వరుగుతే స్పష్టంగా తెలిసిపోతుంది. తమ దేశాన్ని యెలా తీర్చిదిద్దుకోవాలో ఆలోచించుటకు అశక్తులై, తమ బుర్రలను విదేశీయుల బుర్రలతో తోడించి, ఊహా జనితమూ అవసరూపకమూ, అశుద్ధమూ నైన అర్థంగాని సిద్ధాంతాల పెరువు చెప్పుకుని ప్రతి చిన్న విషయానికీ విదేశాలనుండి స్ఫూర్తిని పొందంచే ఆలోచనకలుగవంత ఆత్మ విస్మృతిని పొందిన కాంగ్రెస్ కమ్యూనిస్టుల సోషలిస్టు సిద్ధాంతాలకన్నా, విశుద్ధ జాతీయ భావంతో భారత్‌ను భారతీయధృక్పథం ద్వారానే తీర్చిదిద్దుకోవాలనే ఆత్మ విశ్వాసంతో తమ కాళ్ళమీద తాము నిలబడగలిగే స్వతంత్ర భావానికి తమ స్వదేశంనుండే స్ఫూర్తిని పొందే జనసంఘం సయం గదా! ఈ సందర్భంలో "ఆంధ్రభూమి" సంపాదకుల ఈ క్రింది వ్యాఖ్యానాలు స్మరించదగినవి. "మనరాష్ట్రంలో గోవా విలీనీకరణను తొలగే వారందరూ సంకుచిత ప్రాంతీయవాదులని ముద్రవేయడం సుకరమేగాని. హృదయాలను పోల్చుగల్ కు దత్తంచేసే వారికన్న వీళ్ళనయం గదా! వీళ్ళకు జాతీయభావంఇంది. మాతృదేశంపట్ల భక్తిఉంది అంటారు. అలాగే చక్కటి సిద్ధాంతాల పేరుతో తమ హృదయాలను విదేశాలకు దత్తంచేసే వారికి కన్నా స్వదేశంపైనే భక్తి శ్రద్ధలు కల్గియున్న జన సంఘం యెంతో మేలు.

ఈలా హృదయంగా తగినంత ప్రచారం యివ్వకుండా అస్పృశ్యంగా ఉంచివున్న వాళ్లు యెంత మంచి సిద్ధాంతాలు కలిగిన ప్రతి పక్షమైనా ప్రజల మన్ననను పొందలేదు. కాబట్టి దేశ భక్తులైన పెద్దలూ, పత్రికలూ, రచయితలూ, కేవలం తటస్థంగాఉండడంతోనే తృప్తిపొందక కాంగ్రెసే తరువాత పరిణామైన ప్రత్యామ్నాయ పక్షమే దోపుష్టంగా సమాజం ముందుంచడం అవసరం అంతేగాక దాని లక్ష్యాంగేగ ఉన్నతిపైన సముచితమైన ప్రచారాన్ని యివ్వడమూ అత్యంత అవశ్యకం. ఈ దృష్ట్యా జాతీయ సమస్య లన్నింటినీ కేవలం కాకాల్కిక సద్గుణాలతో పంతృప్తి పొందక రాజ్యాంగ పరిష్కారాన్ని చేయగలిగి, భారత్‌ను ప్రపంచంలో గౌరవ ప్రదమైన దేశంగా రూపొందించడమే తనజీవిత కార్యంగా పరిణమించగల జాతీయ పక్షాన్ని నిర్మాణం చేయడంలో కృతకృత్యులం కాలేకపోయిన మన జాతీయ దేశ భక్తి, ప్రతిభాశాలురమూ, రచయితలూ, ఉండిమాత్రం యేంలాభం ?

భూసంస్కరణలు

(8వ పేజీ తరువాయి)

కౌల్దార్లకు రక్షణ కల్పించడమే గాక కౌల్దార్లందరికీ కాము సాగు చేసే భూములపై స్వామ్యాన్ని సంక్రమింపచేసే జీవనం 1957 ఏప్రిల్ 1వ తేదీన అమలులోకి వచ్చింది. భూస్వాములు చాలామంది యీశాసనాన్ని ప్రతిఘటించారు కాని యీ చట్టం రద్దుకూడ అనిచాలామంది కౌల్దార్లు కాముదున్నే భూమికి యజమానులయ్యారు. ఫలితంగా, గ్రామ ప్రాంతాలలో మొత్తం సేద్యపు భూవిస్తీర్ణంలో కౌలు క్రింద వున్న భూముల విస్తీర్ణం 1953-54లో నూటికి 2 వంతులనుంచి